
శ్రీకాకుళంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

# ఓటుకు పోటెత్తారు


శ్రీకాకుళంలో బారులుదీరిన ఓటర్లు

| అసెంబ్లీ | ఓటర్లు | పోలైన ఓట్లు | శాతం |
|---|---|---|---|
| ఆమదాలవలస | 193858 | 153225 | 79.04 |
| ఎచ్చెర్ల | 244760 | 197280 | 80.60 |
| ఇచ్ఛాపురం | 268202 | 182902 | 68.20 |
| నరసన్నపేట | 214866 | 172676 | 80.36 |
| పలాస | 219348 | 161432 | 73.60 |
| పాతపట్నం | 225313 | 157705 | 69.99 |
| శ్రీకాకుళం | 273260 | 183630 | 67.20 |
| టెక్కలి | 236327 | 185008 | 78.28 |
| మొత్తం | 18,75,934 | 13,93,858 | 74.30 |

- సార్వత్రిక ఎన్నికల్లో 74.30 శాతం పోలింగ్
- ఓటింగ్‌లో మహిళలే ముందంజ

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పోటెత్తారు. జిల్లాలో శ్రీకాకుళం పార్లమెంట్‌తో పాటు 8అసెంబ్లీ నియోజకవర్గాలకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలో మొత్తం 18,75,934 మంది ఓటర్లు ఉండగా.. రాత్రి 10.30 గంటల సమయానికి 13,93,858 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 7,21,692 మంది మహిళలు, 6,72,149 మంది పురుషులు, 17 మంది ట్రాన్స్‌జెండర్స్ ఓటేశారు. మొత్తం 74.30 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభించి.. సాయంత్రం 6 గంటలకు ప్రక్రియ ముగియాలి. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ జాప్యమైంది. సాయంత్రం 6 గంటల సమయానికి చాలామంది ఓటర్లు క్యూలో ఉండగా.. వారంతా ఓటు వేసేసరికి రాత్రి 8 గంటలైంది. టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి, లక్కివలస, మూలపేలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ సాగింది.





## 105 వయసులో.. ఓటేసిన అమ్మాయమ్మ

గుజరాతీపేట/రణస్థలం, మే 13: బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి వేణుగోపాలం మాతృమూర్తి అమ్మాయమ్మ 105 ఏళ్ల వయసులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటలోని పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎన్.ఈశ్వరరావు ఆమెను కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

# వైసీపీ అరాచకం

- టీడీపీ వర్గీయులపై దాడులు
- పోలింగ్ కేంద్రాల వద్ద రౌడీషీటర్ల హల్‌చల్
- ఏజెంట్లుగా మాజీ వలంటీర్లు..

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి/ శ్రీకాకుళం రూరల్/ పొందూరు/ మెళియాపుట్టి/ ఆమదాలవలస/నరసన్నపేట/ ఇచ్ఛాపురం)

పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తల అరాచకాలు కొనసాగాయి. కొన్నికేంద్రాల వద్ద రౌడీషీటర్లు హల్‌చల్ చేసి ఉద్దేశపూర్వకంగా టీడీపీ సానుభూతి పరుల్ని బెదిరించేందుకు యత్నించారు. పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు వివిధ రకాల కుట్రలు పన్నారు. ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్లు వైసీపీ ఎన్నికల ఏజెంట్లుగా కొనసాగారు. వారే పలుచోట్ల వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి వైసీపీకి ఓటు వేయించారు. వీటిని గమనించిన టీడీపీ అభ్యంతరం తెలిపినా.. ఫలితం లేకపోయింది.


గార : కళింగపట్నంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

- గార మండలం కళింగపట్నం, అరంగిపేటలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేలా వైసీపీ నాయకులు వ్యవహరించారు. ఓటరు స్లిప్పులు అందజేస్తున్న టీడీపీ శిబిరంపై పోలీసుల సమక్షంలోనే దాడికి తెగబడ్డారు. టెంట్లు పీకేసి టీడీపీ శిబిరాలను ధ్వంసం చేసి ఓటరు జాబితాలను చింపివేశారు. టీడీపీ సానుభూతి పరులను పోలింగ్ కేంద్రంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు టీడీపీ నాయకులు ఫిర్యాదుచేశారు. పోలింగ్ అధికారులు సంఘటనా ప్రాంతానికి చేరుకోవడంతో వైసీపీ నాయకులు జారుకున్నారు.

### టీడీపీ అభ్యర్థి గొండు శంకర్‌ను అడ్డుకున్న వైసీపీ వర్గీయులు

- శ్రీకాకుళం మండలం ఇప్పిలిలోని 238, 239 పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లను వైసీపీ వర్గీయులు బలవంతంగా బయటకు నెట్టేశారు. విషయం తెలుసుకున్న శ్రీకాకుళం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆ పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు యత్నించగా.. వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. గ్రామంలోకి వెళ్లనీయకుండా ఆయన వాహనాన్ని అడ్డగించేశారు. దాడికి కూడా యత్నించగా.. శంకర్ వర్గీయులు అడ్డుకున్నారు. వైసీపీ నాయకుల తీరును నిరసిస్తూ రోడ్డుపైనే శంకర్ బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఈ ఘటనపై టీడీపీ అభ్యర్థి శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఎల్.ఎస్.నాయుడు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పొడుగు రాము, లోలుగు రామారావు, ఇప్పిలి శివ, కొయ్యాన రాము, లుకలాపు తిరుపతి, ఇప్పిలి సూర్యారావు దాడికి యత్నించినట్టు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వీరంతా పరారీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే శ్రీకాకుళం మండలం బైరిలో పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ వర్గీయులపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఐ ఎల్.ఎస్.నాయుడు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు.
- శ్రీకాకుళం రూరల్ చాపురం పంచాయతీలో టీడీపీ-వైసీపీ వర్గాల మధ్య కొట్లాట చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద గోవిందపురానికి చెందిన పళ్ళ వెంకటరమణ ఓటు విషయంలో వైసీపీ నాయకుడు అల్లు లక్ష్మీనారాయణ టీడీపీకి చెందిన మళ్ల నర్సయ్యకు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో వైసీపీ నాయకుడు కర్రతో దాడి చేయడంతో టీడీపీ వర్గానికి చెందిన తంగి లక్ష్మి, సూర్యప్రకాష్, గోవిందరావులతో పాటు అల్లు లక్ష్మీనారాయణ వర్గానికి దెబ్బలు తగిలాయి. వీరంతా రిమ్స్‌లో చికిత్స పొంది ఔట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ రిపోర్ట్ ఆధారంగా ఎస్ఐ వాసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.
- కవిటి మండల టీడీపీ అధ్యక్షుడు వి.రంగారావుపై వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డాయి. ఇచ్ఛాపురం మండలం బాలకృష్ణాపురంలో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ తలెత్తింది.
- శ్రీకాకుళంలోని గర్ల్స్ కళాశాలలో పోలింగ్ కేంద్రం వద్ద వైసీపీకి చెందిన రౌడీషీటర్ హల్‌చల్ చేశారు. శ్యాంపాలెం ప్రాంతానికి చెందిన టీడీపీ కార్యకర్తపై చేయిచేసుకున్నారు. ఓటర్లు రౌడీషీటర్ తీరుపై మండిపడ్డారు. పోలీసులు కలుగజేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు.
- పొందూరు మండలంలో గోకర్ణపల్లిలో టీడీపీ వైసీపీ కార్యకర్తల మధ్య కొట్లాట జరిగింది. టీడీపీ ఏజెంట్‌పై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. టీడీపీ కార్యకర్తలు తిరుగుబాటు చేశారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. వైసీపీ అభ్యర్థి తమ్మినేని సీతారాంకు ఎన్నికల జనరల్ ఏజెంట్‌గా ఆయన సతీమణి తమ్మినేని వాణి వెళ్లారు. దీంతో గొడవ ముదిరింది. ఏకంగా గంటా 15 నిమిషాలు పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా ఆరంభమైంది. టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ కూడా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే తోలాపి, లోలుగు గ్రామాల్లోను టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దౌర్జన్యాలకు దిగింది. గోకర్ణపల్లితో పాటు పలు గ్రామాలను ఎస్పీ రాధిక, ఆర్వో నవీన్‌కుమార్ పరిశీలించారు.
- మెళియాపుట్టి మండలం చాపరలో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు లాఠీచార్జి చేయగా.. టీడీపీ కార్యకర్తలు ఎం.దుర్యోధన, గేదెల తిరుపతిరావుకి గాయాలయ్యాయి.
- ఆమదాలవలస మండలంలోని కుద్దిరాంలో టీడీపీ కార్యకర్త మొయ్యిల రమణమూర్తిపై వైసీపీ శ్రేణులు దాడి చేయగా.. తీవ్రంగా గాయపడ్డాడు. పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్ల విషయంలో చిన్న వాగ్వాదం తలెత్తడంతో ఘర్షణకు దారి తీసింది. దాడిలో గాయపడిన రమణమూర్తిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. అలాగే ఆమదాలవలస మండలంలోని అమృతలింగానగరం, రొట్టవలస, యరగాం, నందికొండ కేంద్రాల వద్ద ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.


నరసన్నపేట : గోపాలపెంటలో వైసీపీ దాడిలో గాయపడిన వినోద్


ఆమదాలవలస : కుద్దిరాంలో గాయపడిన టీడీపీ కార్యకర్త రమణమూర్తి


నరసన్నపేట: బొరిగివలసలో కర్రలతో వైసీపీ- టీడీపీ వర్గీయుల దాడులు

## బొరిగివలసలో ఇరువర్గాల మధ్య కొట్లాట

నరసన్నపేట మండలం బొరిగివలసలో పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ- వైసీపీ వర్గీయుల మధ్య కొట్లాట జరిగింది. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో పోలింగ్‌ను అడ్డుకునేందుకు వైసీపీ శ్రేణులు టీడీపీ వర్గీయులపై దాడికి యత్నించగా.. ప్రతిఘటించారు. కర్రలతో దాడులు చేసుకోగా.. ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు, ప్రత్యేక బలగాలు మోహరించి పరిస్థితిని అదుపు చేశాయి. రాత్రి 8.15 గంటల వరకు పోలింగ్ సాగింది. సీఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అలాగే గోపాలపెంటలో క్యూలైన్‌లో జనసేన కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. దీంతో జనసేన కార్యకర్త పి.వినోద్‌కు గాయాలు కాగా నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వినోద్‌ను టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి, జనసేన కన్వీనర్ బలగ ప్రవీణ్ పరామర్శించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### గొర్లె కిరణ్‌కు నిలదీత

ఎచ్చెర్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కు చేదు అనుభవం ఎదురైంది. పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యేను ఎచ్చెర్ల మండలం ధర్మవరంలో ఓటర్లు, గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా.. ఎలా వస్తారంటూ నిలదీశారు. పోలీసులు గ్రామస్థులకు సర్దిచెప్పి.. గొర్లె కిరణ్‌ను అక్కడి నుంచి పంపించేశారు. లావేరు మండలం వెంకటాపురంలో 76వ పోలింగ్ కేంద్రం వద్ద రెండు వర్గాల మధ్య వివాదం జరిగింది. ఆమదాలవలసలో కళాశాల వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. సరుబుజ్జిలి మండలంలో రొట్టవలస, ఎరగాం, నందికొండ గ్రామాల్లో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది.






ఓటేసిన వృద్ధులు, దివ్యాంగుడు


శ్రీకాకుళం రూరల్ : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గొండు శంకర్


నరసన్నపేట పోలింగ్ కేంద్రం వద్ద డీఐజీ విశాల్‌గున్నీ

### డీఐజీ పరిశీలన..

ఎన్నికల నేపథ్యంలో గొడవలు జరగకుండా కేంద్ర పోలీసు బలగాలు.. ఇటు రాష్ట్ర బలగాలు మోహరించాయి. టీడీపీ వైసీపీ నాయకుల మధ్య పలుచోట్ల వాగ్వాదాలు జరుగుతుండటంతో పరిస్థితిని చక్కదిద్దాయి. సరుబుజ్జిలి, నరసన్నపేట.. తదితర ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను డీఐజీ విశాల్ గున్నీ పరిశీలించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే కలెక్టర్ మనజీర్‌జిలానీ సమూన్, ఎస్పీ రాధిక పలుప్రాంతాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడారు.


మెళియాపుట్టి : చాపరలో గాయపడిన దుర్యోధన

## మొరాయించిన ఈవీఎంలు

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి/ శ్రీకాకుళం రూరల్/ టెక్కలి/ఆమదాలవలస)

జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాంకేతిక లోపంతో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 100వ పోలింగ్ కేంద్రంలో మూడుసార్లు ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. మరో ఈవీఎం ద్వారా ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఫ్యాన్లు లేక, తాగునీటి సౌకర్యం లేక ఓటర్లు ఇబ్బంది పడగా.. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అచ్చెన్నాయుడు.. ఆర్వో నూరుల్‌కమర్‌తో మాట్లాడి సౌకర్యాలు కల్పించారు. నర్సింగపల్లిలో 89, తలగాంలో 159, జీఎన్ పేటలో 252, రావివలసలోని 104వ కేంద్రాల్లో.. ఈవీఎంలు మొరాయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. టెక్కలి చేరివీధిలోని 110వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో సంబంధిత పీవో మరో ఈవీఎం పెట్టారు.

- ఆమదాలవలస నియోజకవర్గంలోని పాతినవారివీధి పోలింగ్ కేంద్రం, లక్ష్ముడుపేట, బొబ్బిలిపేట పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. సరుబుజ్జిలి మండలం చినకాగితాపల్లిలో వైసీపీ ఏజెంట్లు రాలేదని.. అరగంట ఆలస్యంగా పోలింగ్ ఆరంభమైంది. యరగాంలో రాత్రి 12గంటలవరకు పోలింగ్ జరిగింది. రాత్రి 10.30 గంటలకు 120 మంది ఓటర్లు ఇంకా క్యూ లో ఉన్నారు.
- సంతబొమ్మాళి మండలం సీతానగరం, వజ్రపుకొత్తూరు మండలం చిన్నవంక, రణస్థలం మండలం దేవరపల్లి, నరసన్నపేటలో 133 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు విసిగిపోయారు.
- శ్రీకాకుళం మండలం నైర గ్రామంలోని 83, 84 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. సోమవారం ఉదయం 8 గంటల వరకూ పోలింగ్ మొదలుకాలేదు. కళ్లేపల్లిలోని 233 పోలింగ్ కేంద్రంలో సైతం ఈవీఎంలు మొరాయించాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో అరగంట పాటు పోలింగ్ నిలిచిపోయింది.


సరుబుజ్జిలి : యరగాంలో సోమవారం రాత్రి 11 గంటలకు క్యూలో ఉన్న ఓటర్లు



## స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎంలు



పోలింగ్ అనంతరం ఈవీఎంలు భారీ బందోబస్తు నడుమ.. స్ట్రాంగ్‌రూమ్‌కు చేరుకున్నాయి. ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు.. సోమవారం రాత్రి 9.15 గంటలకు తొలుత ఎచ్చెర్ల నియోజకవర్గ ఈవీఎంలు వచ్చాయి. ఇక్కడ రిసెప్షన్ పాయింట్‌లో పరిశీలించి.. స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. మిగిలిన నియోజకవర్గాల నుంచి ఈవీఎంలు మంగళవారం తెల్లవారుజామున చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రిసెప్షన్ పాయింట్ వద్ద ఏర్పాట్లను కమిషనర్ తమీమ్ అన్సారియా పర్యవేక్షిస్తున్నారు. - గుజరాతీపేట

# దిక్సూచి

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

ఏటా ప్రపంచవ్యాప్తంగా పది బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయని అంచనా. దానిలో 30 శాతం అంటే మూడు బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలనే మహాసముద్రాలు శోషించుకుంటాయి. అందువల్ల సముద్ర పర్యావరణాన్ని అతిపెద్ద కార్బన్ సింక్‌గా చెప్పుకుంటాం. భూ వాతావరణాన్ని రక్షిస్తున్న సముద్ర పర్యావరణానికి చేపలవేట, సముద్రాంతర్గత ఖనిజోద్ధహణం వంటి మానవ కార్యకలాపాలు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి.



# మహా సముద్రాల్లో జీవవైవిధ్య పరిరక్షణ

హై సీస్ ప్రాంతం అంటే సముద్ర తీర దేశాల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ పరిధి(తీరం నుంచి 200 నాటికల్ మైళ్లు)ని దాటి విస్తరించిన 'జాతీయ పరిధుల వెలుపలి సముద్ర ప్రాంతం'. దీని సంరక్షణకు సరైన అంతర్జాతీయ చట్టాలు అమలులో లేవు. భూగోళంలో దాదాపు సగం విస్తీర్ణంలో ఉన్న హైసీస్(జాతీయ పరిధుల వెలుపలి సముద్రం ప్రాంతం)లో కేవలం 1.44% మాత్రమే పరిరక్షిస్తున్నారని యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ సీస్(యూఎన్‌సీఎల్ఓఎస్) నివేదిక తెలుపుతోంది. అంటే 99 శాతం హైసీస్ ప్రాంతం ఎటువంటి పరిరక్షణకు నోచుకోవడం లేదు.

వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే భూగోళంలో సగభాగంగా ఉన్న హైసీస్ ప్రాంతాన్ని, అక్కడి సముద్రాంతర్గత పర్యావరణాన్ని రక్షించాల్సిన ఆవశ్యకత ఉంది. అదీ కాక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వది అయిన 'లైఫ్ బిలో వాటర్' అనే ప్రత్యేక లక్ష్యం, సముద్రాంతర్గత పర్యావరణ రక్షణకు సంబంధించి ప్రత్యేకంగా తీర్మానించింది. కాబట్టి సముద్రాంతర్గత పర్యావరణ పరిరక్షణకు ఒక అంతర్జాతీయ ఒడంబడిక అవసరం ఏర్పడింది. ఈ దిశగా చర్యలు చేపట్టడానికి 2022 డిసెంబరులో కెనడాలోని మాంట్రియెల్ నగరంలో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(సీఓపీ)-15లో 'కున్‌మింగ్ - మాంట్రియెల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్ వర్క్'ను ఆమోదించారు. 2030 నాటికల్లా భూమి, సముద్ర పర్యావరణ ప్రాంతంలో 30 శాతాన్ని పరిరక్షించాలని ఈ ఫ్రేమ్‌వర్క్ నిర్దేశిస్తుంది. దీనినే '30x30 వ్యూహం'అని కూడా అంటారు. ఈ వ్యూహం అమలు కోసం అన్ని సముద్రతీర దేశాల మద్దతు కూడగట్టడానికి 'యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ ద సీ' ప్రాధికారితన 'ట్రీటీ ఆఫ్ హైసీస్/బయోలాజికల్ డైవర్సిటీ ఇన్ ఏరియాస్ బియాండ్ నేషనల్ జ్యూరిస్‌డిక్షన్(బీబీఎన్‌జే) ట్రీటీని 2023 మార్చిలో ప్రవేశపెట్టారు. ఈ ఒప్పందంపై అంగీకార సంతకాలు చేయడానికి తీర దేశాలన్నింటికీ 2023 సెప్టెంబరు 20 నుంచి 2025 సెప్టెంబరు 20 వరకు గడువు నిర్దేశించారు. కనీసం 60 దేశాలు ఈ ఒప్పందంపై సంతకం చేసి, దానిని ర్యాటిఫై చేసినప్పుడే ఇది అమలులోకి వస్తుంది. అంటే సంతకాలు చేసిన దేశాలు, తమ దేశంలోని సంవిధానాలకు అనుగుణంగా ఆ ఒప్పందానికి చట్టపరమైన ధృవీకరణను ప్రకటించాల్సి ఉంటుంది.(ఉదాహరణకు పార్లమెంటు ఆమోదం). ఈవిధంగా 88 దేశాలు ఇంతవరకూ బీబీఎన్‌జే ఒప్పందంపై సంతకాలు చేశాయి. రెండు దేశాలు(చిలీ, పలావూ) మాత్రమే ర్యాటిఫై(చట్టపర ధృవీకరణ) చేశాయి. భారత్ సహా మిగతా 86 దేశాలు ర్యాటిఫై చేయాల్సి ఉంది. గడువు కాలం సమీపిస్తుండటంతో సంతకాలు చేసిన దేశాలను ర్యాటిఫై చేసే దిశగా ప్రోత్సహించడానికి 2024 మార్చి 7న బెల్జియంలో 'ద బ్లూ లీడర్స్ హై-లెవల్ ఈవెంట్ ఆన్ బయోడైవర్సిటీ బియాండ్ నేషనల్ జూరిస్‌డిక్షన్' సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీబీఎన్‌జే ఒప్పందాన్ని 2025లో జరగనున్న 'ద యునైటెడ్ నేషన్స్ ఓషన్ కాన్ఫరెన్స్' వేదికగా అమలులోకి తేవడానికి కృషిచేయాలని పిలుపునిచ్చింది.

### బీబీఎన్‌జే ద్వారా ఆశిస్తున్న రంగాల వారీ ప్రయోజనాలు

1. ఆర్థిక ప్రయోజనాలు: దేశ తీరప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి, సముద్ర ఆధారిత ఉద్యోగ, ఆదాయ కల్పన పెంపు, నిజమైన సుస్థిర నీలి ఆర్థికవ్యవస్థ సాధన.
2. సామాజిక ప్రయోజనాలు: భావితరాల సంక్షేమాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ సముద్ర సమానత్వ సూత్రాలను ఆచరణలోకి తేవడం, సముద్ర వనరుల నుంచి అత్యధిక ప్రయోజనాలు పొందేవిధంగా అధ్యయన, నిర్వహణపరమైన కౌశలాల పెంపు.
3. దౌత్యపర ప్రయోజనాలు: దేశాల మధ్య బహుపాక్షిక సహకారం, పరిపాలనాపరమైన సహాయ సహకారాలను బలపర్చడం, అంతర్జాతీయ నిర్ణయాధికారాల పెంపొందింపు, సముద్ర వాతావరణ పునరుద్ధరణ.

### బీబీఎన్‌జే ఒప్పందానికి ఎదురవుతున్న సమస్యలు

1. 30 శాతం ప్రపంచ సముద్ర ప్రాంతాన్ని 2030 వరకు పరిరక్షించాలన్న ధ్యేయం ప్రాతిపదికగా ఏర్పడిన ఈ ఒప్పందం అమలుకు నోచుకోవాలంటే కనీసం 60 దేశాలు ర్యాటిఫై చేయాల్సి ఉంది. కానీ ఇంతవరకూ రెండు దేశాలే ర్యాటిఫై చేశాయి. వచ్చే ఏడాది సెప్టెంబరు 20 నాటికల్లా మిగతా 58 దేశాలు ర్యాటిఫై చేయడం సందేహాస్పదమే. ఒకవేళ ర్యాటిఫై చేసినప్పటికీ మరో అయిదేళ్లలో 30 శాతం సముద్ర ప్రాంతాన్ని పరిరక్షించడానికి యుద్ధప్రాతిపదిక చర్యలు అవసరం. ఇంకా నిధుల వితరణ, వ్యవస్థల నిర్మాణం, చట్టం అమలు వ్యవస్థల పరంగా ఒక కొలిక్కిరాని నిర్ణయాలు ఏమేరకు లక్ష్యసాధనకు దారిచూపగలవన్నది సందేహాస్పదం.
2. పర్యావరణ ప్రభావ అంచనాలు హైసీస్ ప్రాంతాల్లో చేయడం సాంకేతికంగా చాలా క్లిష్టమైన అంశం. పలు టెక్నిక్స్ పరంగా కూడా ఇంకా శాస్త్రీయ, సాంకేతిక అధ్యయనాలు జరగాల్సి ఉంది. ఈ అధ్యయనాలకు భారీస్థాయిలో నిధుల కేటాయింపు కూడా అవసరం.
3. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సముద్ర జీవవనరుల పంపిణీని ఏవిధంగా చేయాలనే అంశం అత్యంత క్లిష్టమైనది, చాకచక్యంగా నిర్వహించాల్సిన అంశం.

ఇన్ని సవాళ్లు ఉన్న నేపథ్యంలో, మరో ఏడాదిన్నర కాలంలో బీబీఎన్‌జే ఒప్పందం పట్టాలెక్కడం కష్టసాధ్యమైనప్పటికీ, సుతారమూ సాధించి తీరాల్సిన ఆవశ్యకత ప్రపంచ తీర దేశాలకు ఉంది. ఎందుకంటే, వాతావరణ మార్పుల వల్ల తలెత్తే విపత్తులను ఎక్కువగా ఎదుర్కొనేవి ఆ దేశాలే కాబట్టి. తమ తీర ప్రాంతాలు మునిగిపోకూడదన్నా, తుపానులు రాకుండా ఉండాలన్నా, మత్స్యసంపద తరిగిపోకూడదన్నా భూమిపై అత్యధిక విస్తీర్ణంలో కార్బన్ సింక్ రూపంలో ఆవరించి ఉన్న సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించుకోకతప్పదు. దీనికి బీబీఎన్‌జే ఒప్పందం ఒక చక్కని చుక్కానిగా ఉపయోగపడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

### బీబీఎన్‌జే ఒప్పందం-లక్ష్యాలు

1. మొత్తం సముద్ర భాగంలో మూడింట రెండువంతులుగా ఉన్న హైసీస్ ప్రాంతాన్ని, ప్రస్తుతం ఉన్న అత్యల్ప రక్షితస్థాయి(1.44 శాతం) నుంచి మరింత ఎక్కువ రక్షిత స్థాయికి పెంచడం. తద్వారా సముద్ర ఆవరణ వ్యవస్థను పరిరక్షించడం.
2. హైసీస్ ప్రాంతంలో ఉన్న మెరైన్ జెనెటిక్ రిసోర్సెస్(సముద్రాంతర్గత జీవ వనరులు - సముద్రపు జీవులు, నాచు, మొక్కలు మొదలైన వాటిని) అన్ని దేశాల మధ్య న్యాయబద్ధంగా, సమంగా పంపిణీ చేసి అన్ని దేశాలకు సమానంగా ఆర్థిక లబ్ధి చేకూర్చడం.
3. సముద్రాంతర్గత ఖనిజోద్గ్రహణం(డీప్ సీ మైనింగ్) వంటి సముద్ర ఆవరణ వ్యవస్థలకు హాని కలిగించే మానవ చర్యలకు అనుమతించే ముందు వివిధ దేశాలు పర్యావరణ ప్రభావాలను సమర్థవంతంగా అంచనా వేసే మార్గదర్శకాలను రూపొందించడం.



ఎం.బాలలత, సివిల్స్ మెంటార్

# ఐఐఎఫ్‌టీ

## ఆన్‌లైన్‌లో ఎంబీఏ(ఐబీ)



న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ) - ఎంబీఏ(ఇంటర్నేషనల్ బిజినెస్) ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. వీరికి ఆన్‌లైన్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

**ప్రోగ్రామ్ వివరాలు:** ఈ ప్రోగ్రామ్‌ను వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఉద్దేశించారు. దీని వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొదటి ఏడాది మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ, ట్రేడ్ అండ్ ఫైనాన్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ కోర్సులు చదవాల్సి ఉంటుంది. రెండో ఏడాది ఫైనాన్స్, ట్రేడ్, మార్కెటింగ్, స్ట్రాటజీ, హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎకనామిక్స్ స్పెషలైజేషన్‌లలో ఒకదాన్ని ఎంచుకోవాలి. ప్రోగ్రామ్‌లో భాగంగా వర్చువల్ సెషన్స్ ఉంటాయి. పారిశ్రామిక నిపుణులు గెస్ట్ లెక్చర్స్ ఇస్తారు. కేస్ స్టడీస్, ప్రాబ్లం సాల్వింగ్ విధానాలపై బృంద చర్చలు ఉంటాయి. వారాంతాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఆన్‌లైన్ సెషన్స్ నిర్వహిస్తారు.

**అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ వయోపరిమితి నిబంధనలు లేవు. కనీసం ఏడాది ప్రొఫెషనల్ అనుభవం తప్పనిసరి. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లు వర్తిస్తాయి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **వెబ్‌సైట్:** www.iift.ac.in

# ఐహెచ్‌ఎంలో డిప్లొమా

హాజీపూర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం)- డిప్లొమా ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అకడమిక్ మెరిట్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు వైవా, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాదిన్నర. దేశవ్యాప్తంగా ఉన్న స్టార్ హోటళ్లలో ఏడాది పాటు ఇంటెన్సివ్ ట్రెయినింగ్, ఆర్నెల్లపాటు ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఉంటాయి.

**విభాగాలు-సీట్లు:** ఫుడ్ ప్రొడక్షన్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ విభాగాలు ఉన్నాయి. ఒక్కోదానిలో 56 సీట్లు ఉన్నాయి. ప్రతి విభాగంలో జనరల్ అభ్యర్థులకు 26, ఓబీసీలకు 15, ఎస్సీలకు 8, ఎస్టీలకు 4, ఈడబ్ల్యూఎస్ వర్గానికి 3 సీట్లు ప్రత్యేకించారు.



**అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు(స్టేట్/సెంట్రల్) నుంచి ఏదేని గ్రూపుతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు.

**వెబ్‌సైట్:** ihmhajipur.net

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/PRJDZZDలో చదవండి.

# నవ్య | చిత్రజ్యోతి




## క్యూలో నిల్చుని ఓటేసిన సినీ ప్రముఖులు

సోమవారం హైదరాబాద్‌లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో సినీ ప్రముఖులు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. సాధారణ జనంతో పాటు ఉదయం ఏడు గంటలకే పోలింగ్ బూత్‌కు వెళ్లి క్యూ లైన్లలో నిలబడి, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. మెగాస్టార్ చిరంజీవి, మోహన్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్, మహేశ్ బాబు, అల్లు అర్జున్, రామ్‌చరణ్, కల్యాణ్‌రామ్, డాక్టర్ రాజశేఖర్, నాని, నాగచైతన్య విజయ్ దేవరకొండ.. ఒకరనేమిటి అందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 'మీరు కూడా ఓటు వేయండ'ంటూ పిలుపునిచ్చారు.










## మాతృభాషలోనూ డబ్బింగ్

దక్షిణాది అభిమానులే కాక ఉత్తరాది ప్రేక్షకలోకం కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ఇందులో ప్రభాస్‌కు జోడీగా దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. జూన్ 27న ఈ చిత్రం విడుదల కానుండడంతో చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసింది. ఇటీవలే ఈ మూవీలో తన పాత్ర కోసం దీపికా డబ్బింగ్ మొదలుపెట్టారు. ఆ పాత్ర డబ్బింగ్‌ను హిందీలోనే కాకుండా తన మాతృభాష అయిన కన్నడలోనూ దీపికానే స్వయంగా చెప్పుకోవడం విశేషం. తన మాతృభాషలో డబ్బింగ్‌కు దీపికానే వాయిస్ అందించడంతో ఇది మూవీకి మరింత ప్లస్ కానుంది అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌కు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీలతో కూడిన భారీ తారాగణం ఇందులో నటిస్తున్నారు. అశ్వినీదత్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





## కేన్స్ చిత్రోత్సవంలో టీజర్ లాంచ్

మంచు విష్ణు నటిస్తున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. ఇందుకు తగ్గట్లే ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ విషయంలో చిత్ర బృందం పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ సినిమా టీజర్‌ను ఈ నెల 20న ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విడుదల చేయబోతున్నారు. 'వరల్డ్ ఆఫ్ కన్నప్ప' పేరుతో రిలీజ్ కానున్న ఈ టీజర్ ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం ధీమాగా ఉంది. కాగా, ఈ భారీ బడ్జెట్ ఫ్యాంటసీ డ్రామాను ముఖేశ్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌బాబు, శరత్‌కుమార్, శివ రాజ్‌కుమార్, అక్షయ్‌కుమార్, మోహన్ లాల్, ప్రభుదేవా వంటి స్టార్స్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

## నటిస్తూ వేదికపై కుప్పకూలిన నటుడు



జీవితంలో చివరి క్షణం వరకూ నటిస్తూ ఉండాలని చాలా మంది చెబుతుంటారు. అది మరాఠి నటుడు సతీశ్ జోషి విషయంలో నిజమైంది. ఆదివారం ఆయన ముంబైలో రంగోత్సవ్ కార్యక్రమంలో ప్రదర్శన ఇస్తూ ఉన్నట్లుండి వేదికపై కుప్పకూలారు. 'ఉదయం నుంచి సతీశ్ అలసటతో కనిపించారు. వేదికపై కార్యక్రమం ప్రారంభమైన కొద్ది సేపటికే ఆయన కింద పడిపోయారు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది.' అని సతీశ్ సన్నిహిత మిత్రుడు, సహ నటుడు రాజేశ్ దేశ్‌పాండే చెప్పారు. మరాఠి నాటకాలు, టీవీ సీరియల్స్, సినిమాల ద్వారా సతీశ్ చిరపరిచితుడు. ఆయన మరణంతో ఓ ప్రతిభాశాలిని మరాఠి చిత్ర పరిశ్రమ కోల్పోయిందని చెప్పాలి.

# ఓటెత్తారు

## జిల్లాలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసేందుకు యువత, ప్రజలు ఉత్సాహం చూపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్.. సాయంత్రం 6 గంటల సమయానికి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లందరికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. చిన్న చిన్న ఘటనలు తప్పా ప్రశాంతంగా పోలింగ్ సాగింది.

- ఆంధ్రజ్యోతి బృందం


కవిటి: ఓటు హక్కు వినియోగించుకున్న ఇచ్ఛాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్ దంపతులు


ఎచ్చెర్లలో ఓటు వేసిన చీపురుపల్లి టీడీపీ అభ్యర్థి కళా వెంకటరావు


జలుమూరు: మర్రివలసలో ఓటు వేసిన నరసన్నపేట టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి దంపతులు


టెక్కలి: కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో కుటుంబసభ్యులతో ఓటుహక్కు వినియోగించుకున్న శ్రీకాకుళం టీడీపీ ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు


టెక్కలి: కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు..


పాతపట్నం: తామర గ్రామంలో ఓటు వేస్తున్న టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు


పలాస: ఓటు వేసిన టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష దంపతులు


పొందూరు: పెనుబర్తిలో ఓటు వేస్తున్న ఆమదాలవలస టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్


శ్రీకాకుళం: ఓటు వేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్


రణస్థలం: బంటుపల్లిలో ఓటు వేసిన బీజేపీ అభ్యర్థి ఎన్ఈఆర్ దంపతులు


రణస్థలంలో ఓటు వేసిన విజయనగరం టీడీపీ ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు దంపతులు


రణస్థలం: మత్స్యకార గ్రామం ఎన్‌జీఆర్ పురంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


జలుమూరు మండలంలో..


నరసన్నపేట: గొట్టిపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఎండలోనే..


శ్రీకాకుళంలో..


టెక్కలి: రావివలసలో బారులుతీరిన మహిళా ఓటర్లు


పొందూరు పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు


శ్రీకాకుళంలో..


మెళియాపుట్టి: చాపరలో ఈవీఎం మొరాయించడంతో ఆందోళన చెందుతున్న ఓటర్లు


ఇచ్ఛాపురం: రత్తకన్న పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొన్న మహిళా ఓటర్లు


శ్రీకాకుళంలో బారులుదీరిన ఓటర్లు


పొందూరు: గోకర్ణపల్లి గ్రామంలో పోలీసు బలగాల పహారా..


జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం పట్టణంలో..


వజ్రపుకొత్తూరు: గుణుపల్లిలో దివ్యాంగుడికి సాయంగా పోలీసులు


నరసన్నపేట: తొలిసారిగా ఓటుహక్కు వినియోగించుకున్న యువత


కంచిలి: డీజీ పురం పోలింగ్ కేంద్రం వద్ద యువత


హిరమండలం: కల్లట పోలింగ్ కేంద్రానికి పడవపై మహేంద్రతనయ నది దాటి వస్తున్న ఓటర్లు


హిరమండలం: పోలింగ్ కేంద్రం వద్ద నేలమట్టమైన టెంటు


ఎల్ఎన్ పేట: లక్ష్మీనర్సుపేట పోలింగ్ కేంద్రం పడిపోయిన టెంటు


నిర్మానుష్యంగా శ్రీకాకుళం నగరంలోని అరసవల్లి జంక్షన్


శ్రీకాకుళంలో..


ఓటు వేసేందుకు వృద్ధురాలిని రిక్షాపై తీసుకువెళ్తున్న దృశ్యం


గార: ఎస్.మత్స్యలేశంలో ..


జి.సిగడాం: పెంట గ్రామంలో..


ఎల్ఎన్ పేటలో..

కాశీబుగ్గ: దివ్యాంగురాలిని..


శ్రీకాకుళం పట్టణంలో దివ్యాంగుడుని తెస్తూ..


హిరమండలం: ఓటు వేసేందుకు వస్తున్న క్షతగాత్రుడు


శ్రీకాకుళం పట్టణంలో..


మెళియాపుట్టిలో..


పలాస: నెమలినారాయణపురంలో..

# చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

**జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించడం, ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఓటర్లు గంటల తరబడి వేచి ఉండి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.**



సరుబుజ్జిలి: షలంత్రి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



మెళియాపుట్టి: చింతలపోలూరు ఒకే గదిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటుతో ఇబ్బందులు

## పాతపట్నం నియోజకవర్గంలో..

**పాతపట్నం/మెళియాపుట్టి/కొత్తూరు/ఎల్ ఎన్‌పేట/హిరమండలం:** పాతపట్నం నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో 68.51 శాతం ఓటింగ్ జరిగినట్లు ఆర్వోఅప్పారావు తెలి పారు. పాత పట్నం మండలం గంగువాడ, కొత్తూరు మండలం నివగాంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తూరు మండలంలో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో ఓటర్లు పోలింగ్ స్టేషన్ వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. కొద్దిసేపటికి వర్షం ఆగిపోవడంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సెల్‌ఫోన్ల వెలుగులో సిబ్బంది విధులు నిర్వహించారు. టీడీపీ పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు పారాపురం, నివగాం, కొత్తూరు తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించు కున్నారు. కొత్తూరు బీసీ కాలనీకి చెందిన బోర సాయికుమార్ ఓటు వేసేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి సదరు అధికారికి ఓటరు స్లిప్ చూపించారు. అప్పటికే ఓటు వేసినట్టుగా గుర్తించడంతో అతడు షాక్ అయ్యాడు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రిసైడింగ్ అధికారిని సంప్రదిం చగా టెండర్ ఓటు వేసేం దుకు అనుమతించారు. హిరమండలం మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోలేదు. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇళ్లనుంచి రాకపోవడంతో పోలింగ్ కొంత నెమ్మదించింది. సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో వాతావరణం చల్లబడింది. ఈ తరువాత ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎల్.ఎన్.పేట మండలంలో 43 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభంకాగా రోటరీనగర్ పోలింగ్ కేంద్రంలో ప్రారంభంలోనే ఈవీఎంకు లైటింగ్ మందగించడంతో 15 నిమిషాల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభ మైంది. లక్ష్మీనర్సుపేట, బొత్తాడసింగి పోలింగ్ కేంద్రాలతో పాటు మరో రెండు పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఘర్షణలు చోటు చేసు కున్నాయి. పోలీసు సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకున్నారు. సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో టెంట్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. మెళియాపుట్టి మండలం మర్రిపాడు, సి- మెళియాపుట్టి పోలింగ్ కేంద్రాల్లో సుమారు గంట పాటు ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు సెక్టార్ అధికారి దానకర్ణుడును నిలదీశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జానకి అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరించడంతో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. కేరాశింగి పోలింగ్ కేంద్రానికి ఉదయం 9 గంటల వరకు ఓటర్లు రాకపోవడంతో అధికారులు ఆందోళన చెందారు. అయితే గ్రామంలో గ్రామదేవత ఉత్సవాలు ఉన్నట్లు తెలుసుకున్నారు. కొసమాల, కరజాడ గ్రామాల్లో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వివాదం జరగడంతో పోలీసులు వచ్చి చెదరగొట్టారు.



నందిగాం: ట్రాక్టర్‌తో ఓటర్లను తరలిస్తున్న దృశ్యం



గుజరాతీపేట: ఎచ్చెర్లలో బారులు తీరిన ఓటర్లు

## ఈవీఎంల మొరాయింపు..

**నరసన్నపేట:** నరసన్నపేట నియోజకవర్గంలో పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. ఈవీఎంలపై పోలింగ్ సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడంతో పలు కేంద్రాల్లో ఈవీఎంల మేనేజ్‌మెంట్ సరిగా రాకపోవడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. జోనంకి, దేశవానిపేట, మడపాం నరసన్నపేట తదితర పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం మొరాయించాయి. యువ ఓటర్లు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ భవిష్యత్‌కు పునాదులు వేసుకునేందుకు ఎంత దూరంలో ఉన్నా ఓటింగ్ వచ్చామని యువ ఓటర్లు తెలిపారు. మండల పరిధిలో జమ్ము, తామరాపల్లి, మాకివలస, కంబకాయి, ఉర్లాం, చోడవరం, సుందరాపురం, లుకలాం, మడపాం పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి ఓటర్లు బారులు తీశారు. గొట్టిపల్లి పోలింగ్ కేంద్రంలో ఎండల టెంట్లు సరిగా వేయకపోవడంతో ఓటర్లు ఎండలో ఇబ్బందులు పడ్డారు.

### డీఐజీ పరిశీలన

పట్టణంలో జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను డీఐజీ విశాల్ గున్నీ, ఎస్పీ జీఆర్ రాధిక వేర్వే రుగా పరిశీలించారు. ఎన్నికల తీరును డ్రోన్ కెమెరా సహాయంతో పర్యవేక్షించారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వ హించాలని సిబ్బందికి ఆదేశించారు. ఉమ్మడి పార్టీ ఎమ్పీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అభ్య ర్థి బగ్గు రమణమూర్తి వేర్వేరుగా జూనియర్, డిగ్రీ కళాశాలలు, బోర్డుఉన్నత పాఠశాల, దేశవానిపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సాయంత్రం ఆరుగంటలు దాటినాజమ్ము, నరసన్నపేటలో 139 పోలింగ్ బూత్, మడపాం, కంబకాయి, సుందరాపురం, ఉర్లాం ఓటర్లు బారులు తీరారు. ఆరు గంటల లోపు వచ్చిన ఓటర్లను అనుమతించి గేట్లను బంద్ చేశారు.

**జలుమూరు:** మండలంలో సోమవారం జరిగిన చిన్న చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. జోనంకి, చల్లవానిపేటలో ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించాయి. ఉదయం పోలింగు మందకొడిగా ప్రారంభమైనా 9 గంటల నుంచి ఓటర్లు బారులు తీరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు అత్యధిక సంఖ్యలో స్వగ్రామాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పోలాకి:** మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సుసరాం, ఈదులవలస, మబగాం, బెలమర వనవిష్ణుపురం గ్రామాల్లో చెదురు మదురు సంఘటనలు జరిగాయి. దీర్ఘాశి, గుప్పెడుపేట, కొత్తరేవు, జడూరు, గాతలవలస గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. దీర్ఘాశిలో 102 సంవత్సరాల వృద్ధుడు తన కుటుంబసభ్యులతో ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. నియోజకవర్గంలో 77 శాతం పోలింగ్ జరిగినట్టు ఎన్నికల అధికారి తెలిపారు.

## టెక్కలి నియోజకవర్గంలో..

**టెక్కలి/నందిగాం/సంతబొమ్మాళి:** టెక్కలి నియోజకవర్గంలో చిన్నచిన్న ఘర్షణలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. టెక్కలి మండలం నర్సింగపల్లి మోడల్ పోలింగ్ స్టేషన్ వద్ద పలువురు గిరిజన విద్యార్థులు నృత్యప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. నందిగాం మండలం కణితివూరు 84వ పోలింగ్ కేంద్రంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి చింతాడ శ్రీనివాసరావు దేవళభద్రలోను, స్వతంత్ర అభ్యర్థి అట్టాడ రాజేష్ పెద్దలవునిపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించుకున్నారు. నందిగాం 67వ పోలింగ్ కేంద్రం, ఆనందపురం పోలింగ్ కేంద్రాల్లో కొద్దిసేపు ఈవీ ఎంలు మొరాయించాయి. నందిగాం 69 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సమయం ముగిసిన తరువాత పలువురు ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిల్చున్నారు. టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి, ఎస్ఐ మహ్మద్ అమీర్ ఆలీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సంతబొమ్మాళి మండలం సీతానగరం, ఎం.మరువాడ, మూలపేట పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. నౌపడలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకోగా పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు. లక్కివలస, మూలపేటలో రాత్రి ఎనిమిది గంటల వరకూ ఓటరు బారులు తీరారు. టెక్కలి, సీతాపురం బూత్‌లను డీఐజీ విశాల్ గున్నీ, ఎస్పీ రాధిక, సీఐ షైడయ్య పరిశీలించారు. టెక్కలిలోని పలు పోలిం గ్ కేంద్రాల్లో రాత్రి 8.30 వరకు పోలింగ్ కొనసాగింది.

## పలాస నియోజకవర్గంలో...

**పలాస/పలాసరూరల్/కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు,వజ్రపుకొత్తూరు,మందస:** పలాస నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. కిష్టుపురంలో అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు పోలింగ్ కేంద్రానికి దపదపా లుగా వెళ్లివస్తుండడంతో టీడీపీ నాయకులు ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం రేగింది. పోలీసులు వచ్చి సద్దుమణిగించారు. మందస మండలంలో 96 పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. వజ్రపుకొత్తూరు మండలంలో గంటల తరబడి ఓటర్లు క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించకున్నారు. పెద్ద మురహరిపురంలో మంత్రి అప్పలరాజు పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వచ్చిన సమయంలో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకొంది. పోలీసులు కలుగ చేసుకుని సర్దిచెప్పారు. కొండవూరు, మంచినీళ్లపేట, చినవంక పోలింగ్ కేంద్రాలో ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ పక్రియకు అంతరాయం ఏర్పడింది.

## శ్రీకాకుళంలో...

**కలెక్టరేట్:** నగరంలో పోలింగ్ సందడి ఉదయం 7 గంటలనుంచే ప్రారంభమైంది. ఓటర్లు ఎండబారిన పడకుండా ఓటువేసి ఇంటికి చేరుకుందామనే ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పీఎస్ఎన్ఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఉదయం 8 గంటలకే ఎండలో క్యూలైన్లలో నిల్చుని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధికారులు అరకొర ఏర్పాట్లు చేయడంతో వారు ఎండలోనే నిలబడాల్సి వచ్చింది. క్యూలైన్లలో వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉదయం నుంచి ఎక్కువ సంఖ్యలో ఓటర్లు తరలిరావడంతో సుమారు 4 గంటల పాటు క్యూలైన్లలో నిలుచున్నారు. పోలింగ్ నెమ్మదిగా జరగడం, పోలింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కొంతమంది ఓటు వేయకుండానే వెనుదిరిగారు. మొదటి నుంచీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తింపు ఉన్నా తక్కువ మంది పోలీసు సిబ్బందిని నియమించారు. ఇక్కడ వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య పలుమార్లు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకానొక సమయంలో ఎస్పీ రాధిక సిబ్బందితో వచ్చి ఇరువర్గాలను వెనక్కు పంపించారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన ఓ ఛోటా నాయకుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పైకి దూసుకువచ్చే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసుల జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక్కడ పోలింగ్ కేంద్రంలో వైసీపీకి చెందిన నాయకులు కొందరు 167 పోలింగ్ బూత్ వద్ద కుర్చీ వేసుకుని కూర్చోవడం, మహిళా ఓటర్లతో మాట్లాడడం కనిపించింది. ● నగరంలోని వరం మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓ యువకుడు తన ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు చేరుకున్నాడు. కానీ అతని ఓటు అప్పటికే వేసినట్లు సంబంధిత అధికారులు చెప్పడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. చివరకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆ యువకునికి టెండర్ ఓటు వేసే సదుపాయాన్ని కల్పించారు.

### కిష్టప్పేట పోలింగ్ కేంద్రంలో గందరగోళం

**శ్రీకాకుళం క్రైం:** శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్పేట గ్రామంలో 272, 273 పోలింగ్ కేంద్రాల్లో సోమ వారం ఉదయం గందరగోళం నెలకొంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా పోలింగ్ కేంద్రాల్లో బాన్న తేజేశ్వరరావు, బాన్న తిరుపతిరావు ఇద్దరు ఏజెంట్‌లు వలంటీర్లుగా విధులు నిర్వహించారని, వారిని ఎలా కొనసాగిస్తారని టీడీపీ జనరల్ ఏజెంట్ ఫిర్యాదు చేయడంతో పోలింగ్ కాసేపు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు అక్కడికి చేరుకుని ఆర్వోతో మాట్లాడారు. ఏజెంట్ లుగా ఉన్న వలంటీర్ల రాజీనామా వివరాలు ఆర్వోకి అందించాలని ధర్మాన వారికి సూచించారు. దీంతో వారు ఆర్వోకి ఆ వివరాలు అందించగా 7.40 నిమిషాలకు పోలింగ్ ప్రారంభమైంది.

**గార:** మండలంలో మండలంలో 75 పోలింగ్ కేంద్రాల పరిధిలో 63,620 మంది ఓటర్లు ఉండగా 52,896 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 78.25 శాతం ఓటర్లు ఓట్లు వేశారు. కళింగపట్నంలో టీడీపీ వైసీపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలో కుర్చీలు చెల్లాచెదురుగా విసురుకున్నారు. ఈ ఘటనలో టీడీపీ వారి శిబిరం నేల కూలిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణప్రసాద్ అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## ఎచ్చెర్ల నియోజకవర్గంలో...

**రణస్థలం:** రణస్థలం మండలంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. నగరప్పాలెం, దేవరాపల్లి గ్రామాల్లో ఉదయం ఈవీఎంలు మొరాయించాయి. దీంతో పోలింగ్‌కు ఆటంకం ఏర్ప డింది. మెంటాడ, కృష్ణాపురం, కమ్మసిగడాం, చిల్లపేటరాజం, నారువ, పైడి భీమవరం గ్రామాల్లో చిన్నపాటి వివాదాలు జరిగాయి. పోలీసులు సముదాయించడంతో పరిస్థితి సద్దు మణిగింది. రణస్థలం మండల కేంద్రం, జీరుపాలేం గ్రామంలో రాత్రి 10 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. క్యూలైన్‌లో ఉన్న వారికి అధికారులు అవకాశం ఇచ్చారు. ● **లావేరు:** మండలంలో సోమవారం జరిగిన ఎన్నికలు అక్కడక్కడ చెదురు మదురు ఘర్షణలు తప్ప ప్రశాంతంగా జరిగాయి. మండుటెండను కూడా లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటుహక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు. గోవిందపురం, బెజ్జిపురం, తాళ్లవలస తదితర గ్రామాల్లో చెదురు మదురు ఘర్షణలు చోటు చేసుకున్నాయి. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అదపాక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

● **గుజరాతీపేట:** ఎచ్చెర్ల మండలంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తొలుత మందకొడిగా పోలింగ్ ప్రారంభమైనా ఆ తర్వాత ఊపందుకుంది. 11 నుంచి 2 గంటల వరకు ఎంత తీవ్రత ఎక్కువగా ఉండగా రెండు గంటల తర్వాత పోలింగ్ ముమ్మరంగా సాగింది. ఫరీద్‌పేటలో 261 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరా యించడంతో ఉదయం పోలింగ్ ప్రక్రియ కొద్దిసేపు ఓటర్లు నిరీక్షించాల్సి వచ్చింది. భగీరథపురంలో 11.45 గంటల సమ యంలో అర గంట సమయం ఈవీఎం మొరాయించింది. ఆ సమయంలో మహిళలు ఇబ్బందులకు గురయ్యారు. మత్స్య కార గ్రామాలైన డి.మత్స్యలేశం, బడివానిపేట, బుడగట్ల పాలేం తదితర గ్రామాల్లో యువకులు, మహిళలు ఉత్సాహం గా ఓటింగ్‌లో పాల్గొన్నారు. పొన్నాడ పోలింగ్ కేంద్రం బటయ కొద్దిసేపు రాజకీయ పక్షాల మధ్య జరిగిన గొడవ జరగ్గా పోలీసులు జోక్యంతో చల్లారింది. ఎచ్చెర్లలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి అసెంబ్లీ కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు ఓటు వేశారు. ఎస్.ఎం.పురంలో జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి ఓటుహక్కును వినియోగించుకుని, పోలింగ్ ఏజెంట్‌గా పాల్గొన్నారు. టీవీ, సినీ నటుడు షకలక శకలక శంకర్ తన స్వగ్రామమైన అరిణాం అక్కివలసలో ఓటు వేశారు. పోలింగ్ సాయంత్రం ఆరు గంటలకు ముగియాల్సి ఉనప్పటికీ, పలు గ్రామాల్లో క్యూలైన్‌లో ఓటర్లు ఉండడంతో వారికి స్లిప్పులు ఇచ్చారు.

**జి.సిగడాం:** మండలంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. వృద్ధులను, దివ్యాంగులను వీల్‌చైర్‌పై ఓటు వేసేందుకు తరలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. కొన్ని చోట్ల ఈవీఎంలు నెమ్మదిగా పనిచేయడంతో పోలింగ్ మందకొడిగా సాగింది. యువకులు అధిక శాతం పోలింగ్‌లో పాల్గొన్నారు.

## ఆమదాలవలస నియోజవర్గంలో..

**ఆమదాలవలస/సరుబుజ్జిలి/పొందూరు/బూర్జ:** ఆమదాలవలస నియోజకవర్గంలోని ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. సరుబుజ్జిలి మండలం రొట్టవల పోలింగ్ కేంద్రంలో వీల్‌ఛైర్లు లేకపోవడంతో 95 ఏళ్ల వృద్ధురాలు పిన్నింటి ఆనందమ్మ తన కుటుంబ సభ్యుల సహ కారంతో ఓటు వేసింది. మునిసిపాలిటీ రెండో వార్డు కృష్ణాపురం పోలింగ్ కేంద్రం పైడి మాణిక్యమ్మ అనే వృద్ధురాలు ఎండ తీవ్రతను తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయింది. స్థానికులు సపర్యాలు చేసి ప్రత్యేక వాహనంపై ఇంటికి తరలించారు. బూర్జ మండ లం రాజుపేటలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మామిడివలస పోలింగ్ కేంద్రం వద్ద రెండు వర్గాల మధ్య ఘర్షణ తలె త్తింది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వివాదం సద్దుమణిగింది. లోలుగు గ్రామంలో 100 మంది ఓట్లు గల్లంతయ్యాయి. నియోజకవర్గంలోని కొర్లకోట, బొబ్బిలిపేట, కృష్ణాపురం పోలింగ్ కేంద్రాలను డీఐజీ విశాల్ గున్ని పరిశీలించారు.

## ఇచ్ఛాపురం నియోజకవర్గంలో..

**ఇచ్ఛాపురం/సోంపేట/కవిటి/కంచిలి:** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఓటర్లు బారులు తీరారు. 299 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఇచ్ఛాపురంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 21వ వార్డుకు చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు కొరికాన నరసమ్మ 12వ సారి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. కవిటిలోని పోలింగ్ కేంద్రం 97లో ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్, సతీమణి ఓటు హక్కును విని యోగించు కున్నారు. కవిటి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వి.రంగా రావుపై వైసీపీ మూకలు దాడి చేశాయి. గాయపడిన ఆయన్ను కార్యకర్తలు స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే అశోక్ ఆసుపత్రికి చేరు కొని బాధితుడిని పరామర్శించారు. కంచిలి మండలంలో చిన్న చిన్న ఘర్షణలు మినహా పోలింగ్ మొత్తం ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు. సోంపేట మండలంలో చిన్న చిన్న సంఘటనలు తప్ప అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎర్రముక్కాం పోలింగ్ కేంద్రం వద్ద వృద్ధులకు సహాయకులుగా వెళ్లే వారి విషయంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ఇచ్ఛాపురంలోని 12, 55 పోలింగ్ కేంద్రాలు, కవిటి మండలంలోని బల్లిపుట్టుగ, ఇద్దివానిపాలెం, బెలగాం, కంచిలి మండలం బూరగాం, బురదపాడు, సోంపేట మండలంలోని తాళపద్ర, గొల్లూరు, కర్తలిపాలెంల్లో రాత్రి 8.30గంటల వరకు పోలింగ్ కొనసాగింది.



కవిటి: చికిత్స పొందుతున్న రంగారావును పరామర్శిస్తున్న అశోక్



పొందూరు: గోకర్ణపల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న జేసీ నవీన్

### బాబు నా ఆశీస్సులు నీకు ఉంటాయి



**రణస్థలం/గుజ రాతిపేట:** బాబు నా ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి.. ప్రజలకు మంచి పాలన ఇవ్వు.. దైవ భక్తి కలిగిన వాడివి అంటూ ఓటు వేయ డానికి వచ్చి ఒక వృద్ధురాలు బీజేపీ అభ్యర్థి నడుకుదిటి ఈశ్వర రావుకు ఆశీర్వదించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి వేణు గోపాలం తల్లి అమ్మాయమ్మ 105 సంవత్సరాల వయసు లో ఓటు వేయడానికి వచ్చి ఈశ్వరరావును ఆశీర్వదిం చడం అందరిలో ఆశ్చర్యానికి గురిచేసింది.



పలాస ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో బారులు తీరిన ఓటర్లు



వజ్రపుకొత్తూరు: నువ్వలరేవు కేంద్రం వద్ద..



నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రాధిక



ఆమదాలవలస: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఐజీ విశాల్‌గున్ని



అరసవల్లి: ఎండలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు



పలాసరూరల్: తర్లాకోటలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

# సీఐకి వ్యతిరేకంగా వైసీపీ నేతల ఆందోళన

● **లాఠీ ఝులిపించిన పోలీసులు**

**పలాస:** విధి నిర్వహణలో ఉన్న సీఐ బి.విజయ్‌కు వ్యతిరే కంగా వైసీపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సంఘటన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగింది. టీడీపీ నాయకులు రిగ్గింగ్‌కు పాల్పడేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు లోపలకు చొచ్చుకు వచ్చే ప్రయత్నం చేశారు. అక్కడ విధుల్లో ఉన్న సీఐతో పాటు ఆర్‌పీఎఫ్ సిబ్బంది వారిని అడ్డుకొని బయటకు వెళ్లిపోవాలని చెప్పినా వినకపోవడంతో లాఠీ ఝులిపించారు. ఈక్రమంలో ఓ కౌన్సిలర్‌తో పాటు, కార్యకర్తకు లాఠీ దెబ్బలు తగిలాయి. దీంతో వైసీపీ నాయకులు సీఐకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు రోడ్డుపై బైఠాయించారు. అంతటితో ఆగకుండా సీఐ రెండు కాళ్లు పట్టుకొని కదలనీ యకుండా పట్టుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వర రెడ్డి, సీఐ విజయానంద్, ఎస్ఐ పారినాయుడు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడి సర్దిచె ప్పడంతో వివాదం సద్దుమణిగింది. టీడీపీ నాయకులు రిగ్గింగ్‌కు పాల్పడేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లారనే దాంట్లో నిజం లేదని పోలీసులు, ఎన్నికల అధికారులు తెలిపారు.



సీఐకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వైసీపీ నేతలు

# ఘనంగా రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు

**శ్రీకాకుళంరూరల్:** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ 68వ జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి శ్రీకాకుళంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు, శ్రీకాకుళం టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ రక్తదానం చేశారు.



రక్తదానం చేస్తున్న గొండు శంకర్

# కంట్రోల్ రూమ్‌లో నిరంతర నిఘా

**కలెక్టరేట్:** నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మన్‌జీర్ జిలానీ సమూన్ పర్యవేక్షించారు. పోలింగ్ రోజు పర్యవేక్షణ కోసం నియమితులైన 600 మంది సిబ్బందిని సమన్వయం చేస్తూ.. కలెక్టర్ పరిశీలన చేశారు. కమాండ్ కంట్రోల్ సెల్ నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు. తొలత మాక్ పోలింగ్ జరుగుతున్న తీరును గమనిం చారు. ఒకటి రెండు చోట్ల ఈవీఎంలలో సాంకేతిక లోపాలను గుర్తించి 15 నిమిషాల్లో కొత్త వాటిని ఏర్పాటు చేసేలా ఆదేశాలను జారీ చేశారు. రోజంతా ఈవీఎంలలో సాంకేతిక లోపం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసు కున్నారు. నోడల్ అధికారులతో పోల్‌డే మానటరింగ్ సిస్టం ద్వారా క్రియాశీలన చేయడంతో చిన్న చిన్న లోపాలు, పొరపాట్లు తలెత్తినా కంట్రోల్ రూమ్‌లో వాటిని చూసి సరిచేసేందుకు ఆదేశాలిచ్చారు.



కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షణ చేస్తున్న కలెక్టర్

# ఓటింగ్ సరళిని పరిశీలించిన అచ్చెన్నాయుడు

**టెక్కలి:** టెక్కలి మేజర్ పంచాయతీతో పాటు లింగాలవలస, పోలవరం, రాధావల్లభాపురం, తిర్లంగి, సీతాపురం ప్రాంతాల్లో ఓటింగ్ సరళిని టీడీపీ అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు పరిశీలించారు. అలాగే కోటబొమ్మాళి, నందిగాం మండలాల్లోని పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.

# రైల్వే ఉద్యోగిపై దాడి

**నందిగాం:** మండలంలోని దేవపురం గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి దుప్పల మోహనరావుపై అదే గ్రామానికి చెందిన సంజీవి శ్రీకాంత్, తలగాన భాస్కరరావు రాళ్లతో దాడి చేశారు. సోమవారం సాయంత్రం మోహనరావు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లగా ఏజెంట్ అడ్డుకున్నాడు. దీంతో వాదనకు దిగిన మోహనరావుపై అక్కడే ఉన్న శ్రీకాంత్, భాస్కరరావు దాడి చేశారు. గాయపడిన మోహన్ చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్రాసుపత్రిలో చేరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



అరిణాం అక్కివలసలో ఓటేసిన సినీ నటుడు షకలక శంకర్



టెక్కలి: నర్సింగపల్లి మోడల్‌పోలింగ్ స్టేషన్ వద్ద నృత్యం చేస్తున్న గిరిజన విద్యార్థులు



గార, బూర్జలో ఓటేసిన వృద్ధులు



జి.సిగడాంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల ఘర్షణ



ఇచ్ఛాపురం: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు